'మహాశివరాత్రి జాతర' త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ గౌతమి
- ఏర్పాట్ల పరిశీలన

చెరువు ప్రాంతంలో ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 21 : మార్చి 8న జరిగే మహా శివరాత్రి జాతర కోసం చేస్తున్న ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ గౌతమి ఆదేశించారు. బుధవారం రాజన్న ఆలయ ప్రాంగణం, పార్కింగ్ స్థలంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఈఈ రాజేశ్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, పర్యవేక్షకులు శ్రీరాములు, ఎడ్ల శివ ఉన్నారు.

గొప్ప మానవతావాది కేటీఆర్

- ఎమ్మెల్యే కేటీఆర్ కృషితోనే గల్ఫ్ ఖైదీలకు విముక్తి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

మాట్లాడుతున్న తోట ఆగయ్య

ఎయిర్‌పోర్టులో రవి, మల్లేశంతో బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 21: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ గొప్ప మానవతావాది అని, ఆయన కృషితోనే దుబాయ్ జైలులో 14 ఏండ్లుగా మగ్గుతున్న వారికి విముక్తి కలిగిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. పెద్దూరుకు చెందిన శివరాత్రి మల్లేశం, రవి జైలు నుంచి విడుదలై బుధవారం ఇంటికి వస్తున్నారు. వారిని తీసుకువచ్చేందుకు బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబసభ్యులను వాహనంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి వారితో కలిసి పెద్దూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లిన జిల్లాకు చెందిన ఐదుగురు అక్కడ హత్య కేసులో ఇరుక్కుని జైలులో పడ్డారన్నారు. వారి విడుదల కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ 2009 నుంచి కోసం కృషి చేశారన్నారు. ఎట్టకేలకు కేటీఆర్ కృషి ఫలించి, దుబాయ్ కోర్టు క్షమాభిక్ష ప్రసాదించడంతో నలుగురు స్వదేశం చేరుకున్నారని చెప్పారు. బుధవారం శివరాత్రి, రవి ఇంటికి చేరడంతో వారి ఇండ్లల్లో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. కేటీఆర్ 14 ఏళ్ల పాటు కృషి చేసి, రూ. 30 లక్షల వరకు ఖర్చు చేసి స్వగ్రామానికి తీసుకొచ్చారన్నారు. యువకుల కుటుంబీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, వొజ్జల అగ్గిరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ప్యాక్స్ చైర్మన్ జీల కిష‌న్ యాదవ్, రమేశ్‌రావు, షేక్ అలీ, దేవయ్య, నారాయణ ఉన్నారు.

వారంలో కువైట్‌కు ప్రయాణం

- అంతలోనే యువకుడి దుర్మరణం
- బైకుకు ట్రాక్టర్ ఢీకొని మృతి
- గల్ఫ్‌లో కన్నీరుమున్నీరవుతున్న కొడుకు
- వీర్నపల్లి మండలం బావ్‌సింగ్ తండాలో విషాదం

భూక్యా సతీశ్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: బతుకుదెరువు కోసం తండ్రి వెళ్లిన కువైట్‌కు తాను సైతం ఉపాధి కోసం మరో వారం రోజుల్లో వెళ్లాలనుకున్న యువకుడు అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన వీర్నపల్లి మండలం బావ్ సింగ్ తండాలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. వీర్నపల్లి మండలం బావ్‌సింగ్‌నాయక్ తండాకు చెందిన భూక్య రాజు కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కువైట్‌కు వెళ్లాడు. అయితే చేతికి అందివచ్చిన కొడుకు భూక్యా సతీశ్(19) సైతం ఉపాధి కోసం తండ్రి వద్దకు వెళ్లాలని అనుకున్నాడు. తండ్రి వీసా పంపించడంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాడు. వారంలో వస్తున్నట్టు తండ్రికి సమాచారం కూడా ఇచ్చాడు. ఈ క్రమంలో సతీశ్ బైకుపై తన బంధువు సాయికుమార్‌ను తీసుకొని వ్యక్తిగత పనుల కోసం గొల్లపల్లికి బయలు దేరాడు. బొప్పాపూర్ శివారులో సత్తెపీరీల దర్గా వద్దకు చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో సతీశ్ తలకు తీవ్రగాయాలు కాగా, సాయికుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కాగా, సతీశ్‌ను స్థానిక ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా, వారంలో తన వద్దకు వస్తాడనుకున్న కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కువైట్‌లో రాజు కన్నీరు మున్నీరవుతున్నాడు. తల్లి మంజుల సైతం గుండెలవిసేలా రోదిస్తున్నది. ఎస్ఐ రమాకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మంజుల ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, SIGURLA NARESH, R/o. 4-8/1, Bommena Village, Kathlapur Mandal, Jagitial Dist.-505 306, T.S. Changed My Name as CHIGURLA NARESH, S/o. Bakkanna.
NT-311617

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మాతృ భాషా దినోత్సవం

రుద్రంగి/వేములవాడ రూరల్, ఫిబ్రవరి 21: రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో, వేములవాడ రూరల్ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు భాషపై అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రిన్సిపాళ్లు హరినాథ్‌రాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సమన్వయకర్తలు శ్రీనివాసులు, దీపిక, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకోనున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని సమ్మక్క-సారలమ్మలను కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం దర్శించుకుంటారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు న ర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారని ఆయన పేర్కొన్నారు.

రాజన్న సేవలో ఎమ్మెల్యే

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 21 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నా రు. రాజన్నకు కోడెమొ క్కు చెల్లించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

చందుర్తి,ఫిబ్రవరి 21: స్వయంభూ పద్మావతి గోదాదేవీసమేత శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం గురువారం మూడపెల్లిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత చైర్మన్ జోగినపల్లి పృథ్వీధర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామివారి కల్యాణం మహోత్సవం, అనంతరం అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 21: మల్లారెడ్డిపేట పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించాలని ఎంపీడీఓ రాజేందర్ సూచించారు. మల్లారెడ్డిపేటలో పల్లె ప్రకృతి వనాన్ని బుధవారం సందర్శించారు. వేసవి కాలంలో నీటి సంరక్షణ చర్యలు తీసుకుంటూ పల్లె ప్రకృతి వనాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. రోడ్లకు ఇరువైపులా హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్ ద్వారా నీళ్లు అందించాలన్నారు. ఇక్కడ కార్యదర్శి ఉన్నారు.

ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

వీర్నపల్లి : సారలమ్మను గద్దెకు తీసుకువస్తున్న పూజారులు

సిరిసిల్ల రూరల్ : ఓబులాపూర్‌లో సారలమ్మను గద్దెకు తీసుకువస్తున్న కమిటీ సభ్యులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 21: వనదేవతల జాతరలో అపూర్వ ఘట్టం సారలమ్మ రాకతో మొదలయింది. తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్, మండెపల్లిలో బుధవారం సాయంత్రం జంపన్న వాగు నుంచి సారలమ్మ గద్దెకు చేరింది. పూజారులు డప్పు చప్పుళ్లతో అమ్మవారిని తీసుకొచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

వన దేవతలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

కోనరావుపేట, ఫిబ్రవరి 21: మండలంలోని శివంగాళపల్లిలో సమక్క సారలమ్మ గద్దెలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిజామాబాద్‌లో బోనాల వేడుకలకు హాజరయ్యారు. కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పాషా ఉన్నారు.

వీర్నపల్లి, ఫిబ్రవరి21: శాంతినగర్, బాబాయి చెరువుతండాలో డప్పుచప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, శివసత్తుల పూనకాల నడుమ సారలమ్మ గద్దెపై కొలువుదీరారు. నేడు తల్లి సమ్మక్క గద్దెపైకి రానుండగా జనాలు పెద్దసంఖ్యలో రానున్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఘనంగా ఫేర్‌వెల్ వేడుక

నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సర వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఉన్నారు.

పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం
- అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

కలెక్టరేట్, ఫిబ్రవరి 21 : ఇంటర్, పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. బుధవారం పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పరీక్షల సమయాల్లో ఆర్టీసీ బస్సులను నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని నిర్దేశించారు. పరీక్షా పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 18 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాలోని మొత్తం 35 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. సమావేశంలో డీఈఐవో మోహన్, డీఈవో రమేశ్‌కుమార్, డీపీవో వీరబుచ్చయ్య, భగీరథ ఈఈ జానకి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మహేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్ హఠాన్మరణం

శ్రీనివాస్(ఫైల్)

వేములవాడ, ఫిబ్రవరి 21 : వేములవాడ పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సంకెపల్లి శ్రీనివాస్ (62) బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య కృష్ణకుమారి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. శ్రీనివాస్ పార్థవ దేహానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తడగొండ సత్యయాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఉపాధ్యాయులు నవీన్, శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు

దేవేందర్‌గౌడ్ (ఫైల్)

వీర్నపల్లి, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తీగల దేవేందర్‌గౌడ్ (53) బుధవారం మృతిచెందా డు. రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వారం రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. దేవేందర్ గౌడ్ మృతిపట్ల హెచ్ఎం తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయుడు కదిరె శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. పాఠశాలకు సెలవు ప్రకటించారు.

విద్యుత్ తీగలు తెగి కాలిన మామిడిచెట్లు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 21: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ శివారులోని బాలసాని మల్లేశంకు చెందిన మామిడితోటలోని చెట్లు విద్యుత్ తీగలు తెగిపడిపోవడంతో కొన్నిచెట్లు కాలిపోయినట్లు బాధితుడు వెల్లడించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మామిడితోటలో ఉన్న విద్యుత్ వైర్లు తెగి చెట్లపై పడిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి మామిడిచెట్లు కొన్ని కాలిపోయాయన్నాడు. మామిడితోట కాతదశలో ఉండగా ప్రమాదం జరగటంతో దాదాపు లక్ష వరకు నష్టం వాటిల్లిందన్నాడు. గతంలో కూడ ఇలాగనే జరిగిన సెస్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

టీ వర్క్స్‌లో జిల్లా ఎగ్జిబిట్ల ప్రదర్శన

హైదరాబాద్‌లోని టీ వర్క్స్‌ను సందర్శించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 21: జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన 19 ఎగ్జిబిట్లను బుధవారం హైదరాబాద్‌లోని టీ వర్క్స్‌లో ప్రదర్శించినట్లు డీఎస్‌వో దేవయ్య తెలిపారు. ఈమేరకు నూతన ఆవిష్కరణలను ఉత్తమ ప్రతిభ చూపడంతో జాతీయస్థాయికి ఎంపికకాగా, కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. టీవర్క్స్ ప్రతినిధులు పరిశీలించి అభినందించినట్లు తెలిపారు. ఇక్కడ గైడ్ టీచర్లు,విద్యార్థులు ఉన్నారు.

బోయినపల్లి ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

బోయినపల్లి, ఫిబ్రవరి 21: కరీంనగర్ జిల్లా బోయినపల్లి ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌పై అవిశ్వాసం వీగిపోయింది. వేణుగోపాల్‌పై ఎంపీటీసీలు ఈడుగు రాజేశ్వరి, ఐరెడ్డి గీత, కొంకటి నాగయ్య, డబ్బు మమత, కంకణాల వనజ, ఉయ్యాల శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీవో పులి మధుసూదన్ సమావేశాన్ని నిర్వహించారు. అయితే అవిశ్వాసం పెట్టిన ఎంపీటీసీలు ఎవరూ హాజరుకాలేదు. దీంతో అవిశ్వాసం విగిపోయిన్నట్లు ఆర్డీవో మధుసూదన్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దీంతో ఎంపీపీ వేణుగోపాల్ వర్గం మండలంలోని విలాసాగర్‌లో సంబురాలు జరుపుకున్నారు.

ముదిరాజ్‌లు రాజకీయాల్లో రాణించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

మాట్లాడుతున్న పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట, ఫిబ్రవరి 21: ముదిరాజ్‌లు రాజకీయాల్లో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో బుధవారం ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్శ హన్మాండ్లు హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకున్న మండల ముదిరాజ్ కమిటీ సభ్యులను హన్మాండ్లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యుల అభ్యున్నతికి నూతన కమిటీ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మచ్చ ఆనందం, నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate | సిరిసిల్ల శాఖ (4170) # 12-09-22, ఓల్డ్ బస్టాండ్ రోడ్, రాజన్న సిరిసిల్ల-505301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 25-03-2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. వరకు (అమ్మకం ముగిసేంతవరకూ ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపులతో). బయానా దాఖలుకు చివరి తేది: 22-03-2024న సా. 4.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు: M/s. వినాయక ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్ అప్లయన్సెస్, తౌటు రాజు (Auth Sign), ఇం.నం. 8-1-98, లేబర్ అడ్డా, గాంధీనగర్, సిరిసిల్ల-505301. తౌటు రాజు (తనఖాదారు & రుణగ్రహీత), తండ్రి చంద్రయ్య, ఇం.నం. 8-80, పద్మనగర్, సిరిసిల్ల-505301.
మొత్తం కాంట్రాక్చువల్ బకాయి: రూ. 24,97,558.15 (ఇరవై నాలుగు లక్షల తొంభై ఏడువేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయల పదిహేను పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా సిరిసిల్ల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల గ్రామం మరియు మండలం వద్దగల 33.33 చ.అడుగులు లేదా 29.25 చ.మీటర్లు (R.C.C. ప్లింత్ ఏరియా: G.F 300.00 చ. అడుగులు, 222.62 చ.అడుగులు, F.F 300.00 చ.అడుగులు మరియు S.F 222.62 చ.అడుగులు) విస్తీర్ణం, సర్వే నం. 579లో ప్లాట్ నం.లు E మరియు F, R.C.C. ఇం.నం. 8-1-97 మరియు 8-1-98 యావత్తూ. సరిహద్దులు: తూర్పు: పుల్లూరి సుధాకర్ ఇం.నం. 7-8-66, పడమర: రోడ్, ఉత్తరం: కమలాకర్ షాప్ నం. 8-1-96, దక్షిణం: క్యారం మల్లేశం ఇం.నం. 8-1-99.

రిజర్వు ధర: రూ. 23,01,800/- | బయానా: రూ.2,30,200/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయాలి లేదా RTGS/NEFT వివరాలు: కెనరా బ్యాంక్, సిరిసిల్ల శాఖ, A/c. No. 209272434, IFSC కోడ్: CNRB0004170 అకౌంట్ జమకు 22-03-2024న లేదా ఆలోగా సా. 4.00 గం.వరకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
ఆస్తిని 22-03-2024న ఉ.10.00గం. నుండి సా. 4.00గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును
*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
*ఆస్తి బ్యాంక్ లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనత క్రింద కలదు.
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, సిరిసిల్ల శాఖ వారిని సంప్రదించవచ్చును. ఫోన్ నం. 9440905072
తేది: 19-02-2024, ప్రదేశం: వరంగల్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


రుద్రవరంలో హెల్త్‌సబ్‌సెంటర్‌ను భూమిపూజ చేస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 21: ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని రూ.25 లక్షలతో మంజూరైన హెల్త్ సబ్‌సెంటర్‌కు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతా ల్లో అనారోగ్యానికి గురైనప్పుడు సబ్‌సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీ బూర రాజశేఖర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లి కనుకయ్య తదితరులు ఉన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో పూజలు

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి శ్రీ లక్ష్మీ నర్సింహస్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేను ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ సిరిగిరి శ్రీరాములు, నాయకులు కాంగ్రెస్ మండలాధ్యాక్షుడు పిల్లి కనుకయ్య, కాంగ్రెస్ నాయకులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, రవి, తిరుపతి, కాశ శ్రీనివాస్, గురువయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రుద్రంగి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బాసా నారాయణ, మహ్మద్ షరిఫా, చిట్టిపక మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఇక్కడ నాయకులు గడ్డం శ్రీనివాస్, మనోజ్ ఉన్నారు.

వస్త్ర పరిశ్రమను గట్టెక్కించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు మూషం రమేశ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 21 : సిరిసిల్లలో నెలకొన్న వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని ప్రభుత్వం గట్టెక్కించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేశ్ మాట్లాడారు. సమావేశంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం, ఉపాధిపై చర్చించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో భాగంగా ఫిబ్రవరి 28న మహాధర్నా చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు ఎలిగేటి రాజశేఖర్, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, ఆడెపు సంపత్, తడుక శశికుమార్, మోర తిరుపతి, గడ్డం రాజశేఖర్, పోచమల్లు పాల్గొన్నారు.